Lá thư Tây [illegible]

[illegible]

13390

శ్రీ

సకలోపనిషత్సారసంగ్రహా

ప్రజ్ఞానరామశతకము

ఇది

నరసీపట్టణ వాస్తవ్యుఁడగు గూడాల సుబ్బరాయని

చే రచింపఁబడి ప్రియశిష్యుఁడగు

దేవులపల్లి సుబ్రహ్మణ్యముచే

మొదటికూర్పు 1000

కాకినాడ

కమలాముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె.

1914.

రిజస్టర్డు కాపీరైట్.

శ్రీరస్తు.

శ్రీమహాగణాధిపతయేనమః.

అస్మద్గురు చరణారవిందాభ్యాంనమః.

సకలోపనిషత్సారసంగ్రహ ప్రజ్ఞాన

రామశతకము.

శ్రీరామా నీనామం
బేరేడు జగంబులందు నిహపర సౌఖ్యా
ధారంబై యోపనిష
త్సారంబై వెలుగుచుండుసతతము రామా.

క. రామా నిర్జిత భార్గవ
రామా రణరంగభీమ రవికులసోమా
కామాది గుణవిరామా
శ్రీమానిత సుగుణధామ సీతారామా.

క. వందన శతములొనర్చెద
నిందీవరనేత్ర నిత్యనిర్మలనుత సం
క్రందన రఘునందన భవ
బంధము నెడబాపు భక్తబాంధవరామా.

గీ. బ్రహ్మవిద్యా రహస్యంబు పద్య సరణి
విన్నవించెద నే గొంత వినినయంత
సంతతానంద చిద్భ్రావ సరసిజాక్షు
యవధరింపుము సకలలోకాత్మరామ.

గీ. రామ నామంబు మకుటంబు రామచంద్రు
డేవిభుడు దీని కమనస్కభావమిందు
జెప్పబడినది తప్పైననొప్పగాదె
శ్రీరమా రామ ప్రజ్ఞానసీలరామ.

గీ. లోకపరిచయ పదములుగాకయున్న
దెలియ బడదని పునరుక్తి బలుకుచుంటి
సుకవివరులది తప్పుగా జూడరనుచు
బోధజనకామ సద్గుణాంబోధిరామ.

గీ. బ్రహ్మవిద్య ఋషులు ప్రచురించి రద్దాని
నాంధ్రమున రచించిరాత్మ విదులు
శబ్దభావ కఠిన శైలితో నుండెను
పామరులకు బోధ పడక రామ.

గీ. కొనకు దీని జదివి కొద్దిగానైన
భావమరసి రేని బ్రాంతిదొలగి
ముక్తులగుదు రాత్మశక్తిచే వైరాగ్య
యుక్తులగుచుబోధయుక్తి రామ.

గీ. ముక్తియనగ నజ్ఞాన విముక్తి బంధ
మోక్షమనగను నదియె విమోచనంబు
గాక వేరొక యర్థంబుగలదె చెపుము
రామ రాఘవ శ్రీరామ రామ రామ.

గీ. భూత తుష్టి యొనర్చుటే పుణ్య మిలను
బాధ గావించుటే మహాపాతకంబు
గాక మరిపుణ్య పాపముల్ గలవెభువిని
మార శతకోటి సుందరాకార రామ.

గీ. ఆదిలేక జీవుఁడజ్ఞాన వశమున
వసుధపై జనించు వశము లేక
కర్తననుచు దేహ కర్మంబులకు దాను
భోక్తననుచు ఫలము బొందు రామ.

గీ. ఎట్టకేలకైన గట్టు గానఁగలేక
దొట్రుపడి భవాబ్ధి దుమికి తృష్ణ
బాడబాగ్ని గాల్ప భార్యసుతామిత్ర
వనచరాళి బాధ వడును రామ.

గీ. ద్రవ్య వాంఛవలనఁ దాపత్రయంబుల
దుఃఖ మొందునెపుడు తుష్టిలేక
సార రహిత విషయ సంసృతిలోఁజిక్కి
మోసమొందు భక్తపోష రామ.

గీ. కోట్లకొలది ధనము గూడబెట్టిన ధరా
మండలాధి పత్య మమరియున్న
భ్రాతృ సుత కళత్రి బాంధవ హితులున్న
నొకరు వెంటరా ర యోధ్యరామ.

గీ. తనువు తనదిగాదు తన కెవ్వరును లేరు
తన్నెరుంగడాయె దనకుదానె
పుణ్య పాపకర్మ పుట్టించు జంపును
గాల వశత నదియె గడగి రామ.

క. జనన మరణ ప్రవాహం
బునమునుగుచుదుఃఖములనుబొందుచునమితా
శను దగిలి మృత్యు వశుడై
జను యమపురమునకు పారిసారికు రామా

గీ. వ్యాళ గళమునందు వసియించి భేకంబు
మశక వాంఛ నొందు మాట్కి నరుడు
కాలసర్ప కంఠ గతుడయ్యు విషయ భో
గముల గోరుచుండు గడగి రామ.

గీ. విషయ భోగంబులరయు నీవిశ్వమందు
నింద్రియంబుల నదలించు నెమ్మనంబు
తాల్మి దిగద్రోచు దైన్యంబు దగుల జేయు
దుఃఖము లెల్లను దలపోసి చూడ రామ.

గీ. ఇంద్రియోపశమన మెట్లు భోగంబొను
సుఖము గలదె దాన సుజనులకును
రోగబాధ గల్గి రోగోప శాంతికి
మందు గొనుట భోగమౌనె రామ.

గీ. రోగశాంతియైన రోగికి సుఖమట్లు
దోచుగాని యౌషధోపసేవ
సుకమె రోగరహితునకు దుఃఖమేకదా
యధికమైన నదియు నచల రామ.

గీ. ఆయు వగ్ని తప్తమైన లోహస్థిత
వారిబిందు వట్లు వసుధలోన
వయసు ప్రబల వాయువట్లు నేగును తీగ
మించు లట్లు ధనము లెంచ రామ.

గీ. ఆసకన్న మిగుల దోసంబు మరిలేదు
యాసలుడుగు వాడె యతి వరుండు
మోసమొందు దాన ముల్లోకముల వార
లీశ క్రూర దైత్య నాశ రామ.

గీ. ఒరుల మోసపుచ్చి వెరువక నన్యాయ
మునకు జొచ్చి ద్రవ్యమును
గడించి దుర్వ్యయంబు జేయు తుది
బాధలెరుగరె రాజవినుత లోకరమణ రామ.

గీ. మోహమే బాధమున కాది మూలమంత్ర
దానసంసార వృక్షంబు ఘనమగును
మానవులు దాని మానరజ్ఞాన వశత
చండ రిపు బాహు మదగర్వఖండ రామ.

గీ. క్రోధ మంతక రూపంబు కుతలమందు
వింత గానెంత సుజ్ఞాన వంతులైన
హంత సేయు దలంతు రాహా స్వబంధు
వర్గమున నయ్యు భక్తాపవర్గ రామ.

గీ. ధనముగూర్చి దాన ధర్మముల్ జేయక
తాను గుడువలేక దాచి దాచి
తుదను దొరలకైన దొంగలకైనను
జేర్చు లోభమతిని జెంది రామ.

గీ. ఒకనికొరకు జేయ నూహించు మేల్కీళ్లు
లనుభవించు దాన యంతమందు
కాయమొకటి భేదగతి దోచుటేగాని
యాత్మభేద మేది యభవ రామ.

గీ. హెచ్చువారు తనను మెచ్చుకోవలెనను
పిచ్చబట్టి ధనము వెచ్చబెట్టు
బీద సాధులకును బెట్టిన నీశుండు
సంతసించి మేలొసంగు రామ.

క. సతి జారిణియై తనపై
హిత మించుక లేకయున్న నెయ్యడలనుతుఁ
హత మొనరింప దలంచిన
హితులని మమతం దలంచునెఱిగియు రామ.

క. పరధన విద్యా బలముల
బరికించి సహింపలేక బల్మరు దెగడున్
సరిలేని మత్సరంబున
సరసిజదళనేత్ర లోకసన్నుత రామా.

క. కులమున ధనమున విద్యా
బలమున సౌందర్యముననుఁ బ్రాజ్ఞత్వమునం
గలరే నాతో సరి వా
రిలలో ననుచుండు మదము నెప్పుడు రామ.

గీ. ధనము గూర్చునపుడు దయ గల్గియుండఁడు
రాలియైన హితసుతాళియైన
నట్లలేనినాఁడు నందరికి నసూయ
గల్గు నతనియందు కడకు రామ.

క. రాజులనైన న్విడువక
భూజాతుల నెల్ల రోగపుంజము శత్రు
వ్రాజం బట్లని జేచ్ఛ
నోజం బాధింపుచుండు నో రఘు రామ.

గీ. నిందగల మాతృగర్భంబునందు బుట్టి
పొట్ట కొరకింత యనరాని వట్టి భ్రమల
నెట్టుకొని దన్నెరుంగక నింద్రియముల
దక్కి యడియాస వలలోనజిక్కి రామ

క. ఈరీతి సకల యోనుల
సారెకు సారెకు జనించు సంసృతి ధరుతే
తీరున గడజేరంగలరా
రయ నీకరుణలేక నాత్మ రామా.

గీ. కర్మలెపుడు జన్మ కారణంబులు ఎట్టి
జన్మమైన దుఃఖ జనకమగును
జన్మ కర్మములను సదమల జ్ఞానంబు
నాశనంబొనర్చు నీశ రామ.

క. ఫల కాంక్షచేత కర్మల
నిలలో గావించి ఫలము నీశ్వరునకు
నీయ్యాలయును నట్లీకుండిన
గలుగును వ్యతిరేక ఫలము కడపట రామ.

గీ. చిత్తశుద్ధి గల్గజేయును సత్కర్మ
ఫలము గోరకున్న భ్రాంతియున్న
స్వర్గమనెడి దీర్ఘ స్వప్నభోగంబుల
ననుభవింపజేయు నధిప రామ.

గీ. భక్తి మూడు విధంబులై బరగు బాహ్య
భక్తియు నభేద మేకాంత భక్తులనగ
నందు బాహ్యంబు పూజార్చనాదు లదియు
పదవులొసగును నిష్కామ్యవశత రామ.

గీ. మానసికము మూర్తి ధ్యానంబు తన్నామ
కీర్తనంబు సాధువర్తనంబు
బోధగల్గజేయు భేద బుద్ధికి చతు
ర్విధములైన పదవు లొదవు రామ.

గీ. అన్యదీప్తులు ధరలోన నంధకార
మడప జాలునె రవిదీప్తి యడచినట్లు
కర్మల జ్ఞాన కలుషంబుగాల్పదగునె
జ్ఞాన వహ్ని విధాన బ్రజ్ఞాన రామ.

క. అమనస్క రాజయోగము
నమరస విజ్ఞానఘనము సద్గురుకృపచే
దమబుద్ధి నెరుగువారల
సమమెవ్వరు లేరు భువిని సత్యము రామా.

గీ. మహిమజూపెడి వారలీమహిని పూజ్యు
లనిదలంతురు కొందరప్రాజ్ఞులదియు
మాయగాదె దలంప తన్మహిమ వలన
నహము జనియించి సంసారమాయె రామ.

గీ. ఎట్టివిద్యలైన నెరుగవచ్చునుగాని
యాత్మవిద్య నేర్పు టబ్బురంబు
విమలదృష్టినరయు విద్యల విద్యలే
రాజ వినుత లోకరమణ రామ.

గీ. ఎంత కాలంబు బ్రతికిన నేమిఫలము
యెన్నిభోగంబులుండిన నేటికెల్ల
భోగములు రోగములకె విరాగియైన
సుఖమె తాగికి లేదెనిందుసుఖము రామా.

గీ. తాను సుఖరూపుడగుటచే నుఖమటంచు
విషయముల గోరుచుండునవిద్యవలన
లేశమైన సుఖంబందు లేదుసుఖము
తన్ను తామదిలో బొడగన్న రామ.

గీ. మాతృపితృమలోద్భూతమైత్వగస్థి
రక్తమాంసపురీషమూత్రములతోడ
నిండిదుర్గంధయుక్తమైయుండు దేహ
మందుమమతాభి మానముల్ జెందె రామ

గీ. ఇట్లు దెలసి మనుజుడీజన్మతుదగాగ
దలచి గురుని పాదజలజములకు
వందనములొనర్చి పొందుగ వానిచే
బోధనొందవలె ప్రబోధ రామ.

గీ. గురునివలన బోధనెఱిగి యౌపనిషద
ర్థముగ్రహించవలయు క్రమముగాను
మనసుబుద్ధియందు మగ్నంబుగావించి
తెలియవలయు బుద్ధివలన రామ.

గీ. సర్వభూత దయయు సద్గురుభక్తియు
సాధుసంగమంబు సత్యశౌచ
శమదమార్యసేవ సంతోష మనసూయ
గల్గువారు బోధగాంచు రామ.

గీ. సాధన చతుష్టయము జ్ఞానసాధనంబు
స్వానుభూతివిరాగముల్ సౌఖ్యదములు
జీవకైవల్యమిడు నతిశీఘ్రముగను
బోధలేకున్న నవిగల్గబోవు రామ.

గీ. సాంఖ్యతారకయోగముల్ సమరసైక్య
భావమొనగూర్చు విజ్ఞాన భావులకును
హఠలయాదులు కష్టసాధ్యముల విద్య
నాశమునుగాదు వానిచే నీశ రామ.

గీ. వచన దానాదులైదను వర్తనంబు
లగును కర్మేంద్రియములకు నట్లధీంద్రి
యములకును స్పర్శరూపాదులైదు ప్రాణు
నకు క్షుధాదులు వృత్తులనంత రామ.

గీ. గుదమునందు నహంకృతి హృదయమందు
చిత్తమానసములు రెండు జేరియుండు
బొమలమధ్యమునందుండు బుద్ధి శిరము
నందునవశించు సజ్ఞాన మధిప రామ.

గీ. హృదయమున ప్రాణవాయువు గుదమునంద
పానమును నాభియందు సమాన పవన
మడరు కంఠమునందు దానాఖ్య మారు
తమును వ్యానము దేహమంతటను రామ.

గీ. కాయమునకు జన్మకౌమార వార్ధిక్య
నాశములును జీవునకు సుషుప్తి
స్వప్న జాగ్రితలు ప్రవర్తనలబులు వాని
నొక్కటని దలంతు రోగిని రామ.

గీ. మనసుదలచు బుద్ధి మంచిచెడ్డలనెంచు
చిత్తమెప్పుడు రాగచింతసేయు
నహము నేను నాదియనుచుండు
నన్నియు నాత్మజ్ఞప్తినొందినపుడు రామ.

గీ. ఆత్మజ్ఞప్తి వానినంటకయుండిన
గానబడవు తెల్వి గదసియున్న
నింద్రియములగూడి యిలలోని
విషయాళి బట్టు మనసు కోర్కెవలన రామ.

గీ. భూషములు రెండవిద్య విక్షేప మొకటి
యావరణ మొక్కటది మొదలావరించి
తెల్విగప్పంగ విక్షేపతీవ్రశక్తి
భ్రమల బెట్టును జీవుని విమలరామ.

గీ. జ్ఞానమనగనిజము గన్నట్టు తెల్విదే
భక్తియనగ విడువ బడని ప్రేమ
గానభక్తివలన జ్ఞానంబుగల్గును
శ్రద్ధచేత బోధ సిద్ధిరామ.

క. కాయము తానను భ్రమయ
న్యాయముగా దోచిజీవుడది తాననుచు
న్నే యెడల దానిపోషణ
జేయుచు తద్బాధనొందు జేరఘురామా.

క. తనలాభము నూహించక
తనిగొని పరలాభమునకు బరుగిడదగునా
తనిదాబుద్ధిదలంచుచు
ఘనమతి ఆత్మార్థమరసి గనదగురామా.

గీ. లేనిదీవట్టియధ్యాసమానసంబు
ఇంద్రియంబులపైకి దన్నీడ్చివట్టి
విషయసుఖముల చవిజూపి వెతలబెట్టు
తన్నెరుంగనికతన నిద్ధరణి రామ.

గీ. ప్రత్యగాత్మ నవ్యక్తివ్యాపించిసర్వాంగ
యుక్తమైన వానిశక్తి కొలది

దెలియునింద్రియాదులిలలో స్వవృత్తుల
నెరుగునన్నిటినిమనీషి రామ.

గీ. అవ్యయమనంతమక్షరమజరమమల
మగుణమవికార మానంద మప్రమేయ
మచలమవ్యక్త మగ్రాహ్యమతులమగుచు
నిండియుండెను బ్రహ్మాండఖండ రామ.

గీ. నిర్వికార నిరాకార నిరుపమాన
సచ్చిదానందకారణాసాధ్యభేద్య
పరమపరిపూర్ణ నిర్గుణబ్రహ్మమందు
ప్రకృతిబొడనూపెచిద్ఘనప్రభను రామ.

గీ. జలమునందు మృత్తుగలసియుండినరీతి
పువ్వునందు తావి బొదలుమాడ్కి
నగ్నియందునుష్ణమమరినచందాన
చిత్తునందు ప్రకృతి జెందె రామ.

గీ. నిర్వికారమైన నిష్కళంకమునందు
ప్రకృతితో చెననుచు బల్కుశ్రుతులు
వింతగాదలంతురంతటివిజ్ఞాన
మందు ప్రకృతియుదయమగుట రామ.

గీ. గగనమున పద్మముదయించుపగిదిశుక్తి
రజితమైనట్లు రజ్జువుభుజగమైన
కరణినధ్యాత్మలోసృష్టిగల్గెనఘ
మారశతకోటి సుందరాకార రామ.

గీ. క్షేవికరహితమైత్యతేబహుశ్యామని
యిచ్ఛయించి జూచువెట్లటంచు
శంకదోచుగాన సర్వేశ్వరునకిచ్ఛ
గల్గిచూచెననుట క్రమమురామ.

గీ. ప్రకృతిగల్గవచ్చు బ్రహ్మతేజంబున
సవితృదీప్తియందు సంభవించి
ఘనసమూహమఖిలమునకు నాధారమై
వెలసెగాదె పాపవిలయరామ.

గీ. అట్లగల్గభానుడభిలషించెనెమున్ను
వాటికవిజనించె వాస్తవముగ
నట్లతనకుదాని యావిర్భవించెను
జ్ఞానమంకుప్రకృతి గడగిరామ;

గీ. సత్వరాజసతామస సంజ్ఞలలర
నన్నృత జడదుఃఖ రూపిణియైనప్రకృతి
జ్ఞానమునదోచె తత్సాక్షకలితమైన
బ్రహ్మమందునగల్గె నీశ్వరుడురామ.

గీ. రాజసగుణంబునందున్న బ్రహ్మమునకు
చతురుండని కూటస్థుడనియు ప్రత్య
గాత్మయని నామములనిడి రార్యులఖిల
లోకరక్షక సత్కృపాలోకరామ.

గీ. ప్రకృతిసత్వంబు మాయనాబరగుచుండు
రాజసగుణంబవిద్యనారమ్యమొనగు

నీశ్వరుడునాత్ముడీ రెంటనిర్గమించు
బ్రహ్మచైతన్య మొకటియేసుమ్మి రామ.

గీ. ఈశ్వరునకు మాయయే కారణాంగంబు
నట్లనయ్యెనాత్మునకునవిద్య
యతనికదివశంబుయితనికవిద్యవ
శంబుగాదు గుణకదంబరామ.

గీ. నిర్మలోపాధికుడుగాన నీశ్వరుండు
సర్వసంపూర్ణ విజ్ఞానసహితుడయ్యె
ప్రత్యగాత్మకుమలిన సత్వంబుదాన
నజ్ఞతప్రాజ్ఞతలనొందెసుధిపరామ,

గీ. కారణాంగంబువశ్యమైన కారణమున
తనకునాత్మునకు నుపాధిదలచిలోలుత
నిచ్ఛయొదవ నీక్షించె నీశ్వరుండు
బహువిధంబులుగా నిజప్రకృతిరామ.

గీ. ప్రకృతి మూడవగుణమందు బ్రహ్మతేజ
మమరనవ్యక్తముదయించె నందువలన
మహదహంకారములు గల్గెమానవేంద్ర
భానుకులచంద్ర సద్గుణాభరణరామ.

గీ. ఐదుభూతంబులుదయించె నహమునందు
త్రిగుణవిషయాత్మలైజగత్సృష్టికొరకు
వరుసగానీశ్వరాజ్ఞచే వారిజాక్ష
దశరథాత్మజ దైతేయదమనరామ॥

గీ. తానిసత్వసమష్ట్యర్థభాగలవియు
మతియుజ్ఞాతృత్వమును నహంకృతియుచిత్త
మానసములను శేళ్ళతో మహిమలలర
బ్రికృతియంతఃకరణమయ్యె బ్రిబలిరామ.

గీ. భూతసాత్వికవ్యష్ట్యర్థములునవియు
క్రమముగా నైదుజ్ఞానేంద్రియములునయ్యె
నటుల రజసగుణ సమష్ట్యర్థఖండ
పంచకము ప్రాణపంచకంబయ్యె రామ.

గీ. వ్యష్టిరయ్యర్థశకలముల్ వరుసగాను
నైదుకర్మేంద్రియములయ్యె నన్నిగలసి
యాత్మనకు లింగదేహమై యలరుచుండె
నిదియెలోకాంతరములకు నేగురామ.

గీ. పంచభూతంబులు పంచీకృతంబుగా
నర్థశకలములు చతుర్థభాగ
ములనుగూడి దుఃఖములనొందుటకు దేహి
స్థూలదేహమయ్యె సుగుణరామ,

గీ. ఆత్మయొకటి సచ్చిదానందరూపంబ
నాత్మలింగతనువులఖిలములును
ప్రతిఫలించెనాత్మ ప్రతిలింగదేహంబు
లందునొక్కరీతి నధిప రామ.

గీ. ఆత్మలింగతనువులన్నిటిలో వెలి
నిండియుండితనదు నిరుపమాన

తెల్విప్రతిఫలించి ధీవృత్తిలోనది
యహమునొంది జీవుడాయె రామ.

గీ. విశ్వతైజసప్రాజ్ఞులన బేళ్ళతోడ
జాగరత్స్వప్నసుప్తులసంతతంబు
మెలగుచుండును కరణసంకలితుడగుచు
స్థూలదేహముతానని జూచిరామ.

గీ. ఈశ్వరుండు విరాట్టననెసగుజాగ్ర
తనుసుషుప్తినివ్యాకృతాఖ్యనొప్పు
స్వప్నమందుహిరణ్యగర్భాహ్వయమున
వెలుగుచుండు సమష్ట్యవస్థలను రామ.

గీ. దేవతిర్యఙ్మనుష్యాది దేహభేద
సృష్టియీరీతినయ్యె విశిష్టముగను
జంగమస్థావరాండాండ లింగభేద
మగునుపాధులతోడ నీమమునరామ.

గీ. ఈశ్వరునకుస్థూలమీశ్వరజగములు
నఖిలలింగతనువులతనిసూక్ష్మ
మతనికారణంబు మాయయేజీవున
కట్లనొకటవిద్యగలసిరామ.

గీ. తరణికిరణంబు లుదకంబు కరణినలరు
దారువుమనుష్యుడట్లనె దనరుచుండు
బ్రహ్మమఖిలంబుగాదోచు భ్రాంతివశత
శ్రీరమారామ ప్రజ్ఞానశీలరామ.

గీ. తనదుదీప్తిఁ దోఁచె తనకన్యముగనదె
భ్రాంతియనఁగబరగె బహుళముగను
నన్యమెందుగలదనంతమై బ్రహ్మంబు
నిండియుండెభువననిలయ రామ.

గీ. బుద్ధిగుణదోషములచేత బోధమయుడు
తత్తదాకారముగదోఁచు ధాతుకలిత
పటసమాయోగమునఁబొల్చు స్ఫటికమట్ల
సంగవిరహితజనపాపభంగ రామ.

క. అజ్ఞానము ముదిరినయెడ
ప్రజ్ఞజనించుననదే ప్రపంచవివేకా
భిజ్ఞత్వమధిష్ఠానము
సుజ్ఞానముగానబుద్ధిశోభిలు రామా.

గీ. మాటిమాటికి నజ్ఞానమగ్నమగుచు
పుట్టిగిట్టుచు సద్గురుబోధనేఁగి
నిజముగనలేక మనసుతో నెనసివిషయ
పతితయగుచుండు తొలికర్మవశత రామ.

గీ. బోధవశమడర బుద్ధిమానసవృత్తు
ములువిచారణనెడి చలనమొంది
యొకటినొకటిగదియముదితమైజ్ఞానాగ్ని
ప్రకృతివనముగాల్చ ప్రబలి రామ.

గీ. పూర్ణభావనచేసుఖస్ఫురణగల్గి
విగతసంకల్పులై మనోవృత్తి దొలఁగి

సర్వసములై చరింతురు సంతతంబు
వారలమనస్కులఖిలనివాసరామ.

గీ. ధ్యానమధికమైన నానాటికజ్ఞాన
మడచిబుద్ధివృత్తివిడచియాత్మ
సుఖముమరిగిజ్ఞానమందులీనంబగు
నపుడు దేహమెరుగడతడురామ.

గీ. సృష్టినెరుగనిబ్రహ్మావరిష్ఠునకును
స్వస్వరూపానుభవ సుఖజ్ఞానముండు
నస్వవిషయానుభవ సుఖజ్ఞానులకును
సాక్షివిజ్ఞానముడుగునే సదయరామ.

గీ. స్వప్రకాశమైన సచ్చిదానందాత్మ
నెరుకయనుచు దాననేగిబయలు
దానివిడువమనుచు నేనునీవునదే
శూన్యమనుచు దెల్పుచుండ్రిరామ.

గీ. తన్ను దానువిడువతరమా నెదసకన్య
మైనదానివిడువదగునుగాని
నిదియశాస్త్రియంబునిది యద్భుతంబంచు
కొందరార్య్యులవనియందు రామ.

గీ. తానుశూన్యమైన దనకేలనీవిద్య
తానుబ్రహ్మమనుచు దలపవలయు
వేదమట్లుకాదె వివరించిదెల్పెను
రవికులాబ్ధితుహినభవనరామ.

గీ. బ్రహ్మమునువచ్చిదానంద రహితమండ్రు
సాక్షియుండవిగలవండు సత్యమైన
చిత్సుఖంబులు సాక్షికి జెందెనట్లు
టంచువాదింతురిటుకొందరవని రామ.

క. ఎరుకుత్పత్తిలయంబులు
పరిపూర్ణమునందుసకలబ్రహ్మాండంబుల్
ధరియించు నదియచిత్సుఖ
పరిపూర్ణముగాదెభక్తపాలన రామా.

గీ. దేనినదియొగాని దెలియంగ నేరము
కన్న శబ్దమెరుగగలదెభువిని
నన్యమైనప్రత్యగాత్మ తానెరుగునా
పూర్ణముననుబోధపూర్ణ రామ.

క. కొందరు యెరుకనిరాత్మను
కొందరుబ్రహ్మంబెయనుచు గొణగుదురునిజం
బందక వారు సమాధిని
జెందకగ్రంధములజూచి శ్రీరఘురామా.

గీ. ఆత్మచైతన్య మహముతో నైక్యమాయె
దానివిడచిన బ్రహ్మంబు తానువాని
విడువకుండిన నెరుక యేవేయునేల
విడువుమనిరి దేగోప్యంబుకదకు రామ.

గీ. అహము లేదు సమానియందరసిచూడ
జ్ఞానమున జేరె సజ్ఞానమానసంబు

ఆత్మచైతన్య మానందమందుగలసె
సాక్షి లేదాయె నెఱుకేదిసదయరామ.

గీ. అహమనునుబుద్ధివృత్తియందాత్మవ్యక్తి
చింతితంబై యదియు తానభవమనుచు
నిజమెఱుంగక భ్రమసి తానేన నెఱుక
దీనివిడువంగవలయును దెలసిరామ.

గీ. ఉన్నపరిపూర్ణమొకరీతి నుండెననుచు
లేనియెఱుకందు బుట్టనే లేదటంచు
దేశకోక్తి నిసర్వం బదేయటంచు
నమ్మి కొందరు స్వేచ్ఛలనందురామ.

గీ. అంతమాత్రాన వాసనలణగిపోవు
మరలజన్మంబుగల్పించుమానసంబు
జాగ్రతావస్థవాసనల్ స్వప్నమందు
గలుగజేయదె మదివానిగనమె రామ

గీ. సృష్టిగలదని చెప్పిన చిత్సుఖంబు
లచలమందున్నవనవలెనట్లయనక
నూరకుండిన నదియులేవుత్రైశైలు
లేవనుచుకోట ననరాదినేశరామ

గీ. అచలబోధయనుచు నాత్మబోధయటంచు
ద్వివిధవాదులైరి తెలియలేక
నాత్మబోధగాక నచలంబుబోధాని
నెఱుగబడిన దెఱుక నెఱుగురామ.

గీ. ధీసుషుప్తిసుఖము దెలియ లేకుండియు
తెలివిగల్గినపుడు దెలుసుకొనును
బ్రత్యగాత్మ తెల్వి పైనున్న కతమున
రాజపినుకిలోకరమణ రామ.

గీ. కరణవృత్తులనీనుండుగదిసియుండు
కరణమందుండు జీవుండు కాంతితోడ
నీశ్వరుడు కర్మఫలములనిచ్చు జీవు
డవిభుజించును కర్త దాననుచు రామ.

గీ. కాయ వాయుమనోధీని కాయములు న
విద్యకోనై దుకోశముల్ వేరు వేర
వానిలోనుండు జీవుండు వాంఛతోడ
సుప్తినొంది నవిద్యలో జొచ్చి రామ.

గీ. తలపనొక్కడె జీవేశ్వరులకు దండిరి
యాంఘగుణదోషమున జీవుడజ్ఞుడయ్యె
గాన నిజము నెఱింగి యజ్ఞానరహితు
డైన జీవుండు బ్రహ్మమౌనధిప రామ.

గీ. తల్లియగు నవిద్య తనకు నాలియునయ్యె
దానిబొందదగునె ధర్మహాని
నెఱుగడాయె జీవుడెంత పాపాత్ముడో
రామరామ సుగుణధామ రామ.

గీ. తల్లితోడ తనకు తగులాటమాయెను
తనదు భార్య తెల్వి తానుసుఖము

నొకరి నొకరు వికుచరొక్కటియాపైయుండె
దనను నాలి నెరుగడామె రామ,

గీ. తలచుటేగాని మనసుస్వతంత్రముగను
జేయజాలదు కార్యనికాయములను
పూర్వకర్మానుగుణములై పొందుపడును
తలపులేభావికర్మలు తనకురామ,

గీ. ఒక్కనిముషమైననూరకుండదుమది
తనకుగానిద్దె పదలచుచుండు
నదియెబంధహేతువజ్ఞానమూలంబు
దానివిడువజాలడాత్మరామ,

క. మదియజ్ఞానమటంచును
విదితముగాజెప్పిరాత్మవిదులుసదయులై
వదలదుజీవునుమనమును
నదియేప్రారబ్ధమనగనాత్మారామా.

గీ. వాసనాత్రయంబు వర్జించియీషణ
త్రయముపడచిమదినిభయమువడచి
షట్వికారములనుజంపి సద్బుద్ధిచే
నెరుగవలెగురుభక్తి తెరవురామ,

గీ. శ్రవణమననిదిధ్యాసనసరణిసేగి
జూడవలయునుమదిలోనజూపునిలిపి
జూచువానినిజూచెడిచోద్యకాని
రాజరాజేంద్రకీర్తిసీరంధ్రరామ,

గీ. కాయమునుగాను యింద్రియగణముగాను
మానసముగాను మారుతుల్ గాను బుద్ధి
గానునిన్నిటి సర్గుప్రజ్ఞానఘనుడ
నేననుచుదన్నుగనదగుదాను రామ.

గీ. తానుజూచుచున్నతత్వంబులన్నియు
తానుగానటంచు దలచివిడచి
చూడజూడబుద్ధి జాడనెరుంగక
కానరాముడు సుఖములోనరామ.

గీ. అదియెతానుగానసహాముమువిడనాడి
యట్లనుండెనేనియదెసమాధి
యదెతురియ్యమదియెయాత్మానుసంధాన
మదియెధారణాఖ్యనలరురామ.

క. గనుగొనుబుద్ధిస్ఫురణము
గననేరక సౌఖ్యవార్ధిగలసి
యహంభావనలేక తాను తానై
జననవినాశముల దొలగుజయశ్రీరామ.

గీ. ధరణినరులు సచ్చిదానందములెగోరు
ననృతదుఃఖజడములజ్ఞులైన
గోరరవియెయాత్మఘనునవిద్యకురూప
ములుజగద్విచిత్రములునురామ.

గీ. పంచకోశములకు పరుడుతానైయుంకి
మించిజడములైన మేనులెల్ల

సంచలించునట్లు సాక్షియై యలరారు
తరణిరీతి నాత్మ ధరణి రామ.

గీ. జలఘటానంతములఁదోచు చంద్రబింబ
మేకమయ్యు బహుత్వంబు నెనయుభంగి
ప్రకృతిసంబంధవశమున బహువికార
మతులఁజూపట్టునొకఁడయ్యె యతఁడు రామ.

గీ. ఏకత్రివాసమున నగ్నికిన్మునకును
కాలిమినన్యోన్య గుణములుగలిగినట్లు
బుద్ధితాదాత్మ్యమున నాత్మభోక్తనని యె
తెలివినొందెను బుద్ధితత్కళను రామ.

క. అపరిచ్ఛేద్యుండయ్యును
సపరిచ్ఛేద్యునివిధాన జడమతినుండు
న్నుపమింత రాని యాత్ముం
డపగత విజ్ఞానవశత నాత్మా రామా.

గీ. ఒక జలాశయమున జూడనొకటియయ్యు
నాకసంబు త్రిభేదమై యలరినట్లు
బుద్ధిగతమన తద్బింబభూతమనగ
పూర్ణమననొప్పు నాత్మ సంపూర్ణ రామ.

గీ. ద్వివిధదృష్టితోడ విహరించుచుండును
బుద్ధితోడగూడి బోధమయుడు
రెండుభాషలాడురీతి నొక్కనరుండు
రాజసమున లోకరమణ రామ.

గీ. ఎల్లవేళలమదినిల్పి యేకదృష్టి
నెల్లభావించిచూచిననల్లయగును
భావనయెవంటభూమి సర్వముఫలించు
పూర్ణభావనచేముక్తిఁబొందురామ.

గీ. నానరూపంబులే మాయనాత్మయనఁగ
నలరుసచ్చిత్సుఖంబులేయవియెతాను
దండనేయుండఁజూడంగదవ్వునామ
రూపములుతనకాత్మస్వరూపరామ.

క. జాగ్రత్స్వప్నసుషుప్తుల
ధీగ్రాహ్యముసేయుచున్న తెల్వియెతత్ప్ర
త్యగ్రూపమైవెలుంగును
సుగ్రీవస్తుతమదారిసూదనరామా.

క. జాగ్రద్వేళాభ్యాసప
రిగ్రహపూర్ణాత్మనిష్ఠదృఢమైనిద్రా
నుగ్రథితమైనమరణ
వ్యగ్రతలేకతడు ముక్తుఁడగుశ్రీరామా.

గీ. హృదయకమలమందు సదమలజ్ఞానమై
తీగమెరుపుభంగిదీప్తితోడ
వెలుగుచుండునాత్మ విభజించిచూచిన
నదియపూర్ణమగు ననంతరామ.

గీ. అతులవిద్యావిశేషసంగతినిసాధి
సేవనెడిస్వప్నదశనొంది నిజగురూక్తి

కతనమేల్కొన్నవాఁడ శ్రీకాంతుఁడరయ
భద్రగిరిధామకరుణాసముద్రరామ
గీ. సూర్యకోటి ప్రకాశమై సూక్ష్మమగుచు
నిత్యనిర్మలమేకమై సత్యమగుచు
పరమపదమై ప్రపూర్ణమై బ్రహ్మమగుచు
జెలుగు వెలుగులమించిదా వెలుగురామ.
క. సర్వావస్థలయందును
సర్వాంగవ్యాప్తమగుచు సాక్ష్యాత్మకమై,
దుర్వారమై వెలుంగును
బర్వేందుసహస్రకోటిభాతినిరామా.
క. జలబుద్బుదములరీతి
న్నిలబ్రహ్మాండములపగిదినిఖిలములానై
వెలుగునుచిన్మాత్రుండే
సలలితజలజాతనేత్రసద్గుణరామ.
గీ. పటవితానంబుతంతువుపగిదినెల్ల
భూతసంఘాతమరయసంపూర్ణమొకటె
నిబిడమైయుండెనిజితానేకవీర
దశరథాత్మజవై తేయదమనరామ.
గీ. ఘటమఠాదులందు గనగనాకసమొక్క
రీతినున్నయట్లు నేతయగుచు
సకలభూతవితతియందు బ్రహ్మముబ్రహ్మ
మందుదనరుచుండెనవియురామ.

గీ. కర్తగాఁడుపరుఁడుకర్మంబులకుదాను
భోక్త గాఁడు విమలబోధమయుఁడు
సాక్షిగాఁడొకండుసర్వస్వరూపుండు
మోక్షధామభువనరక్షరామ

గీ. దృశ్యరూపమంతదొలగించికోట్యర్క-
తేజమట్లదలచిదివ్యదృష్టి
జూడవలయుదేహజాడలెఱుంగక
విపులశరవిలాసవిజయరామ.

గీ. కాయప్రపంచముల వానికారణముల
జీవపరవాచకంబుల జిమ్మివైచి
గానవలయును నుభయలక్ష్యార్థములను
నేకముగతత్వమసియననిదియెరామ

గీ. అట్లగాంచిబుద్ధినం దైక్యమొనరింప
రూపెఱుంగరాకదీపమర్క-
తేజమందుగలసిదెలియరాకున్నట్లు
దెలియరాదుజీవుఁడొలసిరామ.

గీ. తానుతానై వెలుంగుచుదనకుసన్య
మొందుగానకనానందసింధువందు
మగ్నుఁడైయన్యమెఱిగెడిమదినిబాసి
పూర్ణుఁడైయుండునాత్మసంపూర్ణరామ.

గీ. ఎఱిగియున్నమనుజుఁడెత్సటికేగిన
తొలుతరూపుకొంతదొలగియున్న

నతడతండెగాక నితరుండెపరమాత్మ
గాక వేరెపత్యగాత్మరామ.

గీ. తనను తానుబుద్ధిదర్పణంబునజూచి
మేధవిడువవలయుబోధవశత
నదియెసత్సమాధియదియెనిరాలంబ
మదియెతన్మయత్వమధిపరామ.

గీ. సకలలోకములసర్వకాలంబుల
సర్వదేశవస్తుసంఘములను
లోనబయిటనొకవిధానతానెపూర్ణ
మైవెలుంగుచుండునాత్మరామ,

గీ. ప్రత్యగాత్మవ్యక్తిప్రజ్ఞలోపలనుండి
మనసువైకివచ్చిమసలుచుండు
నదియెబంధమట్లగదియకుండగనిల్పి
గానవలయుబుద్ధికవలరామ.

క కనదగుమునుతనుదామది
వెనుకకాపరిపూర్ణముననువీక్షింపదగున్
తనదూపుతెల్వియనిబు
ద్ధినిజూచినతన్నుదానె తెలియుమరామ.

గీ. జలమునందుదోచునలలచందంబున
బ్రహ్మమందుభిన్నభావమొదమె
భేదమొందులేదభేదమై బ్రహ్మంబు
నిండివెల్గుచుండెనీశరామ.

గీ. మాయయనుగాలివీవతన్త్ర హేతువలన
భూతతతియను ఫేనబుద్బుదములెసగ
తరగలనియెడిజగములుదవరుచుండ
నాత్మదుగ్ధాబ్ధియొకరీతివలెరామ.

గీ. క్రిందుమీదుదిక్కులందునవెలిలోన
నొక్కరీతినిండియుండెనాత్మ
అదియుతానుగాననఖిలంబుతానశ్రీ
రంగధామపాపభంగరామ.

గీ. ఏరులబ్ధిగలసియేకమైనవిధాన
భ్రాంతివిడచిదేహిబ్రహ్మమందు
గలసితెలియరాదు కంజాతదళనేత్ర
సర్వలోకవినుత చరితరామ.

గీ. ఆత్మపూర్ణమైయనంతమైసత్యమై
వెల్గుచుండసృష్టివెలినిలోన
కాలదేశవస్తుగతపరిచ్ఛేతంబు
లేకనాశసంబులీలరామ.

గీ. జ్ఞానమొకటియొద్వివిధమైగానబడియె
బుద్ధిజన్యంబసంగ్రబోధమనగ
నొకటివిభజించిదెల్పువేరొకటియాత్మ
సుఖమునెఱిగించుదనకునుశ్లోకరామ.

క. జ్ఞానమెమోక్షస్థానము
జ్ఞానమెసద్భక్తివేదగానముతీర్థ

స్నానంబౌగమమూలము
జ్ఞానమె జపతిపము లఖిలకారణరామ,

క. జ్ఞానముగలవాడయ్యును
మానవుడొనరించులోకమానుషచర్యల్
మానంగవశమెమున్నభి
మానంబునజేయుకర్మమదిశ్రీరామ,

గీ. పూర్వకర్మవలనబురుషుండు రాగవి
రహితులియ్యుకర్మసహితుడగును
మృత్తులోమెలంగుమృత్తికాటకమురీతి
కంటకాసురప్రఖండరామ.

క. శతపత్రింబుననుదకము
లతులితగతిదొలగురీతినానందముతో
సతతముతనుదాగాంచెడి
మతిమంతునిదేహకర్మమంటదురామా,

క. కాయేంద్రియములొనర్చెడి
మాయాప్రారబ్ధకర్మమంటుటకాత్మం
డేయాకారము మోత్షు
శ్రీయుతవైకుంఠధామసీతారామా.

క. గుణకృతదోషములారయ
గుణరహితునకెట్లుగల్గుగోఘృణులుపయః
కణకలుషముగ్రావినరవి
కణమాత్రముతద్వికారమంటునెరామ.

గీ. గురునివలననాత్మగురుబోధనెఱిగిన
కర్మబంధమెట్లుగల్గుతనకు
కలలకర్మబంధకరమౌనె మేల్కన్న
రాజవినుతలోకరమణరామ.

గీ. జ్ఞానమభ్యసించికడముట్టలేనట్టి
వారలూర్ధ్వలోకవాసులగుచు
దేవతాళిగొల్వదివ్యభోగంబుల
బెద్దకాలమనుభవింతురామ.

గీ. పిదపనుర్విలోననుదయింత్రురాజయో
గీంద్రులైనరాజచంద్రులైన
నెసఁదాత్మనిష్ఠులై ముక్తినొందుదు
రీశఘోరపాపనాశరామ.

క. తనసంకల్పమెబంధము
తనసంకల్పక్షయంబెదగుముక్తియాన
స్మనమనినమాయయననదె
జననవినాశములనొందుజయరఘురామా.

క. సంశయమెపాపరూపము
సంశయమేబంధకారిసమరసమతిని
స్సంశయుడైననుజననా
ద్యంశములందొలగిముక్తుడగురఘురామా.

క. వెన్నెలతోగూడినబయలు
న్నట్లునెరుకలేకనొకరీతిగనా

నున్నదన రాకసుఖమై
యున్నది నేనెట్లు దెల్పనోపును రామా.

గీ. కాయకృతములన్ని కల్లని తెలిసియా
మాయ దేహమందు మమత బాసి
జ్ఞానదృష్టి నడసి కాని యజ్ఞానంబు
విడుచుటది యెముక్తి వినుము రామ.

క. వినుచున్న దిగనుచున్నది
తినుచున్నది సోకుచున దిన్నిలగల దెల్లన్
దనుగాదలచుచు మాయా
తనువులకవ్వల నయుండదగు శ్రీరామా.

క. జ్ఞానానందము లేలక్ష్మీ
నారాయణులనంగ శ్రీ వాచ్యం బే
జ్ఞానంబగు పుంవాచ్యం
బానందమటంచు జెప్పబడె శ్రీరామా.

గీ. దండధారియైక మండలధరుడైన
ముండుడైన లుప్తపిండుడైన
జడలు దాల్చి గొప్పయడవులందుండిన
గనడు ముక్తి తన్ను గనక రామ.

గీ. పంచభూతసిద్ధి బడసిన నష్టాంగ
యోగనిష్ఠుడైన విరాగియైన
జోగియైన విషయభోగంబు లెడబాసి
గాసిపడిన ముక్తి గనడు రామ.

గీ. తీర్థయాత్రలెన్ని దిరిగినశతకోటి
మంత్రజపమొనర్చి మహిమగన్న
తన్నెరుంగకున్న తనువు రాదన రాదు
సమరభీమ సాధుగమన రామ.

క. క్రతుశతములొనర్చినఘో
రతపంబులడస్సిఘనను రావళిగనినన్
సరిలేనివ్రతములన్నియు
కరమొనరించినను ముక్తిగానదు రామా.

గీ. నిముషకాలమైననిర్గుణబ్రహ్మవి
జ్ఞానసేయునతడు భూసురులకు
సకలధాత్రినిడినసత్ఫలంబును శత
క్రతుఫలంబునొందగలదు రామ.

క. సకలోపనిషత్సారం
బకలంకజ్ఞానఘనమనంతదురితనా
శకరము తను డాగనుగొన
ముకురంబిదిసకలదేవమునినుత రామా.

క. ఇలలోగూడాలాన్వయ
జలనిధిచంద్రుడుసత్యాశమదమగుణసం
కలితుడుసజ్జనమిత్రుం
డలఘుండగునప్పయాఖ్యుడాత్మ రామా,

క. ఆయనసూనుడుసుబ్బా
రాయుండీరీతినాత్మలక్ష్యస్థితినిం

బాయక దారచియించెను
ధీయుతులీభావమరసి తెలియగ రామా.

గీ. గురురహస్యమందుగూఢియున్నదిబుద్ధి
కుదురుపరచివిన్నగురువులేల
బోధమింతకన్నభువిలోనలేదిందు
గానకున్నతన్నుగనదురామ.

గీ. శివునికృపచేతనీరీతిజెప్పినాడ
తప్పుగల్గినమెప్పుగాదలపవలయు
నుపనిషద్భావమెరిగింపనొరులవశమె
బ్రహ్మరుద్రాదులకుగాక వరదరామ.

క. దీనింజదివినవ్రాసిన
జ్ఞానంబభివృద్ధిబొందునానాటికిన
జ్ఞానంబుడుగుతదనుసం
ధానంబమరుంజిదాత్మతానైవెలుగున్

గీ. దైవకార్యభిలాషుండుధైర్యయుతుడు
రాజవందితుడసమానరమ్యచరితు
డైనదేవులపల్లికులాబ్ధిచంద్రు
డనగవెల్గొందువెంకనాహ్వయుడుభువిని.

క. ధన్యుండగునానిరుపమ
పుణ్యునితనయుండునిత్యబోధ్యుడనుబ్ర
హ్మణ్యుడుమత్ప్రియశిష్యుం
డనయముగాకుండదీనినచ్చొత్తించెన్.

సంపూర్ణము

ప్రకటన.

యీలోకంబున సకలజనంబులును తమయాథార్థ్యంబు నెఱుంగజాలక మాయామయంబగు లోకంబు ననుసరించి జాతి నీతి కులగోత్ర నామరూపాత్మకంబగు దేహంబు తామని భ్రమసి దురభిమానగ్రస్తులై దుష్కర్మంబులొనర్చి, రౌరవాదినరకంబులనుభవించి శునకశూకరాది జన్మంబులెత్తుచు బహువిధదుఃఖంబులనుభవించుచు సంసారసాగరంబు నరికెన్నటికిని దరిజేరకున్నారు. తమయాథార్థ్యము వేదపర్వతగుహాలయంబతిరహస్యంబుగా సంస్కృతభాషతో నుండుటం జేసి పండిత పామర స్త్రీ బాల శూద్రాది సర్వజనులకు తేట తెల్లంబుగా తెలుగుభాషతో సకలోపనిషద్రహస్యార్థమును అనుభవశాస్త్ర దృష్టాంతపూర్వకంబుగా భక్తి వైరాగ్య బోధకపంక్తులు కరతలామలకంబుగా తెలియుటకై పద్యములలో విశేషార్థంబుండునట్లు విశాఖపట్నం జిల్లా గొలుగొండ తాలూకా నరసీపట్నం కాపురస్తుడు గూడాలసుబ్బరాయశాస్త్రిచే రచయింపబడెను.

వలయువారు

దేవులపల్లి సుబ్రహ్మణ్యము.

చామర్లకోట వద్ద వుండూరు.

13390